క్లుప్తంగా

నేడు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే

గుడ్లూరు: మండలంలోని గుండ్లపాలెం గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా బుధవారం సంక్షేమ పథకాల ప్రదర్శనా బోర్డును ఆవిష్కరిస్తామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాపులూరి కృష్ణయాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు హాజరు కావాలని కోరారు.

దాతల సహకారం అభినందనీయం

లింగసముద్రం: పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడిశెట్టి మాధవరావు అన్నారు. మంగళవారం 2001–02వ సంవత్సరంలో పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి సంగా సురేష్ విద్యార్థుల మంచినీటి అవసరాల కోసం పాఠశాలకు నాలుగు మంచినీటి డ్రమ్ములను అందజేశారు.

సంవృద్ధిగా ఎరువులు

కందుకూరు రూరల్: సబ్ డివిజన్ పరిధిలోని లింగసముద్రం, వలేటివారిపాలెం, ఉలవపాడు, కందుకూరు, గుడ్లూరు మండలాల రైతులకు ఎరువులు సంవృద్ధిగా అందుబాటులో ఉన్నాయని కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకురాలు పి.అనసూయ తెలిపారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు రైతులు పొగాకు, శనగ, మిరప పంటలు వేసుకునేందుకు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అన్ని రకాల ఎరువులు కొరత లేకుండా ప్రైవేట్ డీలర్ల వద్ద, రైతు భరోసా కేంద్రాలలో ఉంటాయని తెలిపారు. అలాగే అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు అక్టోబర్ నుంచి ఎమ్మార్పీ ధరలు పెరిగిన దృష్ట్యా డీలర్లు అందరూ వారి షాప్‌లో ధరల పట్టికలో ఎరువుల నిల్వ, ధరలను ఏ రోజుకి ఆ రోజు సూచించి ఎమ్మార్పీ ధరలకు మాత్రమే రైతులకు ఆధార్ కార్డు అనుసంధానం చేసి బయోమెట్రిక్ విధానంలో విక్రయించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుడ్లూరు: కారు బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని జాతీయ రహదారిపై తెట్టు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే.పాజర్ల గ్రామానికి చెందిన కుంచాల కొండయ్య అనే వ్యక్తి మోటార్ బైక్‌పై ఉలవపాడు నుంచి పాజర్లకు వస్తూ మోచర్ల వద్ద ఒంగోలు వైపు వెళ్లే రహదారిలో వస్తుండగా తెట్టు ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదకు వచ్చేసరికి నెల్లూరు నుంచి ఒంగోలువైపు వెళుతున్న కారు బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో రోడ్డుపై పడ్డ కొండయ్య(60) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై–2 రాములు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బ్యూటీపార్లర్ కోర్సులో ఉచిత శిక్షణ

సింగరాయకొండ: ఒంగోలు రూడ్‌సెట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 4 నుంచి 30 రోజులపాటు బ్యూటీపార్లర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ పి.ప్రతాప్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 18 నుంచి 45 ఏళ్లలోపు మహిళలు అర్హులని స్పష్టం చేశారు. అభ్యర్థులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని, శిక్షణ కాలంలో ఉచిత భోజనంతోపాటు వసతి కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 9492583484ను సంప్రదించాలని సూచించారు.

ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

గుడ్లూరు: రోడ్డుమీద నడిచి వెళుతున్న వ్యక్తిని ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలైన సంఘటన గుడ్లూరులోని సినిమాహాల్ సెంటర్ వద్ద మంగళవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే..మామిడిచెట్లు సెంటర్‌లో నివాసం ఉండే చిత్తూరు సుబ్బయ్య బజారు నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా గుడ్లూరు నుంచి తెట్టువైపు వెళుతున్న గుర్తుతెలియని ఆటో బలంగా ఢీకొట్టింది. దీంతో సుబ్బయ్య తలకు తీవ్రగాయాలు కావడంతో 108లో కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

అనారోగ్యంతో ఎంపీటీసీ నవనీతమ్మ మృతి


ఎంపీటీసీ నవనీతమ్మ

టంగుటూరు: మండలంలోని కాకుటూరివారిపాలెం వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ తోట్టెంపూడి నవనీతమ్మ(68) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో వైజాగ్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకు న్యాయం


డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి


హుస్సేన్‌పురంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

● పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ లబ్ధి జరిగిందని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ) అన్నారు. స్థానిక 6వ (పాతూరు) సచివాలయంలో కౌన్సిలర్ దాసరి పద్మ, కన్వీనర్ దాసరి మురళీల అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ 20లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, కౌన్సిలర్లు దాసరి మురళీ కృష్ణా, తిరుపతయ్య, సయ్యద్ రిజ్వాన ఖాలక్, చింతం శ్రీను, ఎస్‌డీ నాయబ్‌రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ రంగనాయకులరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతలపాలెం సచివాలయంవద్ద మంగళవారం సర్పంచ్ మెడబలిమి గురవయ్య అధ్యక్షుడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల లబ్ధి వివరాల బోర్డ్‌ను ఆవిష్కరించి అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్ మెడబలిమి గురవయ్య, ఎంపీటీసీ మెడబలిమి ఆదిలక్ష్మమ్మ, షేక్.ఆదాంబీ, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య, మారం మాలకొండారెడ్డి, జమీలా, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, చెంచు రామయ్య, పాలేటి ప్రేమ్, పిన్నిక రత్తయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనసాగిస్తున్నారని మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్ అన్నారు. మండలంలోని అరివేముల సచివాలయం పరిధిలో మంగళవారం సర్పంచ్ సన్నపురెడ్డి రాధారుక్మిణమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, ఈఓపీఆర్‌డీ కె.సుందర రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని ఎంపీటీసీ డి.జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని హుస్సేన్‌పురం సచివాలయం పరిధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందిన సేవల గురించి, సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియచేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం మానమ్మకం నువ్వే జగనన్న అనే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, చిలకల నారాయణరెడ్డి, ఉండేల చినవెంకటరెడ్డి, యెలికె నారాయణ, టినాని, కె.వెంకట్రామయ్య పాల్గొన్నారు.


ఆలకూరపాడులో మాట్లాడుతున్న సర్పంచ్ రూన్సీరాణి

హనుమంతునిపాడు: ప్రతి ఇంటా సంక్షేమ ఫలాలేనని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మంగళవారం వేములపాడు గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 33 సంక్షేమ పథకాలు అవిష్కరించారు. కార్యక్రమంలో కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సచివాలయ గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి, నోడల్ అధికారి షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని ఆలకూరపాడు సచివాలయంలో మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సచివాలయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి సంక్షేమం, అభివృద్ధి పథకాల ద్వారా రూ. 12 కోట్లు అందాయని ప్రజలకు వివరించి, సంక్షేమ పట్టికను సర్పంచ్ బిల్లా రూన్సీ రాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, ఎంపీటీసీ బూర్ల అనూష, లింగారెడ్డి సురేంద్ర రెడ్డి, కార్యదర్శి సాంబయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో రూ.15.27 కోట్ల లబ్ధి


పాతశింగరబొట్లపాలెంలో పథకాలను వివరిస్తున్న నాయకులు


జరుగుమల్లిలో సంక్షేమ పథకాల బోర్డుని ఆవిష్కరిస్తున్న నేతలు

సింగరాయకొండ: ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామ సచివాలయంలోని లబ్ధిదారులకు రూ.15.27 కోట్ల లబ్ధి ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగినట్లు వైస్ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని మూలగుంటపాడు–2 గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధి పట్టికను ఆవిష్కరించి ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి తరువాత పార్టీ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి రామారావు, సచివాలయ కార్యదర్శి సురేంద్ర, గ్రామ సచివాలయ కన్వీనర్లు ఉండాల విజయభాస్కరరెడ్డి, రాయి క్రాంతి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

కె.ఉప్పలపాడులో రూ.19.97 కోట్ల లబ్ధి

కొండపి (సింగరాయకొండ): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కె ఉప్పలపాడు గ్రామ ప్రజలకు ప్రత్యక్ష, పరోక్షంగా రూ.19.97 కోట్ల లబ్ధి పొందినట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఢాకా పిచ్చిరెడ్డి అన్నారు. కొండపి మండలంలోని కె ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధి పట్టికను ఆవిష్కరించి, గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలిపారు. తరువాత వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో రమణమూర్తి, సర్పంచ్ రావినూతల దయామణి, గ్రామ సచివాలయ సెక్రటరీ ఏ రత్నప్రభ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

జరుగుమల్లి మండలంలో..

జరుగుమల్లి: మండలంలోని చతుకుపాడు సచివాలయంలో మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు, సంక్షేమం, అభివృద్ధి పథకాల రూపంలో రూ.12.87 కోట్ల లబ్ధి చేకూరిందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బత్తిన మదన మనోహర్ తెలిపారు. మండల వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, గ్రామ పంచాయతీ నోడల్ అధికారి ఎం.అంజలీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు పోకూరి వెంకటేశ్వర్లు, పుల్లగూర చెంచయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


కొండపి మండలం కె. ఉప్పలపాడులో ప్రభుత్వ పథకాల లబ్ధిని ఆవిష్కరిస్తున్న దృశ్యం

పొన్నలూరు మండలంలో..

పొన్నలూరు: పొన్నలూరు మండలంలోని పాతశింగరబొట్లపాలెం సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పైరెడ్డిపాలెం సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.13.07 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, వైస్ ఎంపీపీ దాద్దాళి కృష్ణవేణి, సర్పంచ్ పెరికా రమేష్, ఎస్కే చిన్నమస్తాన్, కూనం బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

● ఒడా జూనియర్ ప్లానింగ్ అధికారి అంకయ్య


రికార్డులను పరిశీలిస్తున్న అర్బన్ డెవలప్‌మెంట్ జేపీవో అంకయ్య

సింగరాయకొండ: ఇంటి నిర్మాణ అనుమతుల కోసం ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ అధికారి అంకయ్య అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయానికి మంగళవారం వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. 300 స్క్వేర్ మీటర్ల స్థలంలో జీ ప్లస్ 2 పరిధిలో ఇంటి నిర్మాణాలు పంచాయతీ పరిధిలోకి వస్తుండగా, జీ ప్లస్ 3 పరిధిలో ఇంటి నిర్మాణాలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి వస్తాయన్నారు. ఒంగోలులో 16 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉన్నారని, ఇంటి ప్లాన్ కోసం వీరిని సంప్రదించి వీరి సూచన ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వీరి వివరాలన్ని పంచాయతీలలో అందుబాటులో ఉన్నాయని అంకయ్య వివరించారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవటం వలన ఇంటి ప్లాన్ లో అప్రూవల్ లో జాప్యాన్ని నివారించవచ్చన్నారు. సింగరాయకొండ పంచాయతీ వద్ద ఆరు నెలల రికార్డులు మాత్రమే ఉన్నాయని ఇక్కడి సస్పెండ్ అయిన సెక్రటరీ ఇంతవరకు కార్యదర్శికి రికార్డు అందజేయలేదన్నారు. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం పరిశీలిస్తే 2 అనుమతులు లేని భవనాలను గుర్తించామని, అనధికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన 3 భవనాలను గుర్తించామన్నారు. వీటిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని వివరించారు. వార్డు ప్లానింగ్ అధికారులు అశోక్, బాలకోటయ్య, బుజ్జి, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది రామయ్య, నక్కా శ్రీను, తాటిపర్తి ప్రణయ్ పాల్గొన్నారు.

నేడు కనుమళ్లలో వై ఏపీ నీడ్స్ జగన్

సింగరాయకొండ: మండలంలోని కనుమళ్ల గ్రామ సచివాలయంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షేక్ జమీఉల్లా తెలిపారు. కొండపి మండలంలోని వెన్నూరులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి తెలిపారు. అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు పాల్గొనాలని సూచించారు.

నేడు మల్లవరప్పాడులో వై ఏపీ నీడ్స్ జగన్

టంగుటూరు: మండలంలోని మల్లవరప్పాడు సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రత్నజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలన్నారు. ప్రతి ఒక్క వలంటీర్ తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు.

పీసీపల్లి ఎస్సైగా కోటయ్య

పీసీపల్లి: పీసీపల్లి ఎస్సైగా జి.కోటయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్పీ మలికాగర్గ్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై మాధవరావును కనిగిరి ఎస్సై బదిలీ చేశారు. కనిగిరిలో విధులు నిర్వహిస్తున్న దాసరి ప్రసాద్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు.

అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించాలి

● మండల ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి ఉదయ భాస్కర్

మద్దిపూడి: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి యు.ఉదయభాస్కర్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ దశల్లో ఉన్న జగనన్న గృహాలు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గ్రామాల్లో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డిసెంబర్ 30 నుంచి వికశించు భారత్ యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. సిబిల్ స్కోర్ 750 ఉండే మహిళలకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల్లోపు హామీ లేని రుణాలు అందించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరవేసి మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు, ఏఓ ఎస్కే నాగూర్‌వలి, రాఫా, పలుశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంటను కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు


ఎంపీ శ్రీనివాసులరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

పొన్నలూరు: ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డిని పొన్నలూరు మండల వైఎస్సార్ సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. డిసెంబర్ 3వ తేదీన కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని చెన్నిపాడు సంగమేశ్వర దేవాలయంలో జరిగే శివపార్వతుల శాంతి మహోత్సవ కళ్యాణానికి హాజరు కావాలని ఎంపీకి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే సంగమేశ్వరం దేవాలయ మార్గానికి రూ.20 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నందున ఎంపీ శ్రీనివాసులురెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, సంగమేశ్వర ఆలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బూచిరాజు మాల్యాద్రి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి, చేవూరి పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెనూ అమలు తప్పనిసరి


ఆర్డీఓకు వినతి పత్రం అందచేస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకాన్ని అందచేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 4వ వార్డులోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకంను చైర్మన్ అబ్దుల్ గఫార్ తనిఖీ చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం రిజిస్టర్‌ను, మెను పట్టికను పరిశీలించారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. హెచ్‌ఎం ఎస్కే షానావుల్లా, ఉపాధ్యాయులు, కౌన్సిలర్ దాసరి మురళీకృష్ణా పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి

పట్టణ అభివృద్ధికి సహకారం అందించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మంగళవారం ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వీకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ డిప్యూటీ విద్యాశాఖ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ కార్యాలయం, రవాణా శాఖ కార్యాలయం, డీఎంఅండ్ హెచ్‌ఓ కార్యాలయం తదితర డివిజన్ స్థాయి కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణాలకు స్థల పరిశీలన చేసి, కేటాయింపు చేయాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంకు బైపాస్ రోడ్డు నిర్మాణంకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

కులగణన పక్కాగా నిర్వహించాలి


శిక్షణ తరగతులు పరిశీలించిన ప్రత్యేకాధికారి లక్ష్మీ నరసింహం

సీఎస్‌పురం (పామూరు): కులగణన పక్కాగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో మంగళవారం కులగణనపై మండలంలోని సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఈ నెల 27వ తేదీ నుంచి విధిగా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి పారదర్శకంగా, సమగ్రంగా కులగణన చేసి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: కులగణన సర్వే పక్కాగా నిర్వహించాలని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మండల ప్రత్యేకాధికారి ఎం.లక్ష్మీ నరసింహం అన్నారు. మండల కేంద్రం సచివాలయంలో కులగణనపై జరుగుతున్న శిక్షణ తరగతులు పరిశీలించారు. సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారి స్థితిగతులు పక్కాగా తెలుసుకొని జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ కె.లలిత,ఏఓ క్రిష్టారావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పామూరు: కులగణన పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కుల గణన అవగాహన సదస్సులో ఎంపీడీఓ సచివాలయ సిబ్బందికి కులగణనపై శిక్షణనిచ్చారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుల వివరాలతో పాటు ఇతర పూర్తి వివరాలను నిర్దేశిత నమూనాలో యాప్‌లో నమోదు చేయాలన్నారు. వివరాల నమోదులో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

నాణ్యమైన విద్యా బోధన అందించాలి


కొత్తసీతారాంపురంలో రికార్డులు పరిశీలిస్తున్న కాంప్లెక్స్ చైర్మన్

హనుమంతునిపాడు: నూతన విద్యా విధానంలో భాగంగా విద్యాబుత్తులకు ఆంగ్లంలో నూతన బోధన పద్ధతులు ఉపయోగించి నాణ్యమైన విద్యా బోధన అందించాలని కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్ అన్నారు. కాంప్లెక్స్ పరిధిలో కొత్త సీతారాంపురం, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజర్, వర్క్‌బుక్స్, నోట్ బుక్స్, డైరీలు, మధ్యాహ్న భోజన నిర్వహణ రికార్డులు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్ రికార్డులు పరిశీలించారు. వర్క్‌బుక్స్, నోట్ బుక్స్, డైరీలు పూర్తిగా విద్యార్థులతో రాయించాలన్నారు. విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్‌లో చదవడం రాయడం బాగా నేర్పించాలన్నారు. గజనన్న గోరు ముద్దలో భాగంగా మధ్యాహ్న భోజనంలో మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. హెచ్‌ఎంలు సుబ్బయ్య, గోవింద్ రెడ్డి, ఉపాధ్యాయులున్నారు.

పొగ తోటల్లో నీరు నిల్వ ఉండనీయొద్దు


పొగతోటలను పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

జరుగుమల్లి: పొగాకు తోటల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లే విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని టుబాకో బోర్డు ప్రొడక్షన్ మేనేజర్ ఎం.కృష్ణశ్రీ సూచించారు. నీరు నిల్వ ఉంటే తోటలు ఉరకెత్తి మొక్కలు చనిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. మంగళవారం మండల పరిధిలోని వావిలేటిపాడు, చిరికూరపాడు గ్రామాల్లో పొగ తోటలు, నారుమడులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. టంగుటూరు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పొగాకు నారుమడులు, తోటల్లో సస్యరక్షణ చర్యల గురించి ఎప్పటికప్పుడు బోర్డు అధికారులు, సిబ్బందిని అడిగి తెలుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో శకుంతల, జె.తులసి రైతులు పాల్గొన్నారు.